

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి (వార్త మెయిన్ 1లో)





# మనం
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం | 04 | జూలై | 2023 | పేజీలు : 10


# కాంగ్రెస్‌లో ఫుల్ జోష్

- జనగర్జన విజయవంతం పట్ల సర్వత్రా హర్షం
- ఇక పార్టీ పటిష్టతపై దృష్టి
- రైతు, నిరుద్యోగ డిక్లరేషన్‌పై విస్తృత ప్రచారం

నియోజకవర్గాల్లోనే నాయకుల తిష్ట





**ఖమ్మం, జూలై 3(మనం బ్యూరో) :** తెలంగాణ జన గర్జన సభ విజయవంతం కావడం పట్ల కాంగ్రెస్ పార్టీలో ఫుల్ జోష్ నెలకొంది. నాలుగు రోజుల్లో నాలుగు లక్షల మందిని సమీకరించడం వెనుక కార్యకర్తల అవిశ్రాంత కృషి దాగి వుందని నాయకులు పేర్కొంటున్నారు. ఇదే జోష్‌తో పార్టీ పటిష్టతకు కృషి గావించాలని భావిస్తున్నారు. అదే సందర్భంలో నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని ఉంటూ రైతు, నిరుద్యోగ డిక్లరేషన్‌ను, రాహుల్ గాంధీ హామీలను జనంలోకి తీసుకెళ్లేందుకు నాయకులు వ్యూహరచన చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌కు సాంప్రదాయ ఓటు బ్యాంక్ ఉంది. జిల్లా స్థాయిలో నాయకత్వం పటిష్టంగా లేకున్నా ఆయా నియోజకవర్గాల్లో ఉన్న నేతలు తమ అనుచరులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఇప్పటి వరకు వస్తున్నారు. మాజీ ఎంపీ 10లో..

# పాదయాత్ర 'బంధం'

- క్షేత్రస్థాయి సిబ్బందితో భట్టి ఆత్మీయ సమావేశం
- సత్కరించి, సహపంక్తి భోజనం చేసిన సీఎల్పీ నేత
- పాదయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



**ఖమ్మం, జూలై 3(మనం బ్యూరో) :** పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో క్రియాశీలకంగా క్షేత్రస్థాయిలో పాల్గొన్న సిబ్బందితో సోమవారం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆత్మీయ సమావేశం నిర్వహించి వారితో సహపంక్తి భోజనం చేశారు. సామాన్యుడిగా పాదయాత్ర నిర్వహించిన భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ లో టెంటు వేసిన శ్రామికులు, చక్కటి భోజనం అందించిన వంట మనుషులు, వాహనాల డ్రైవర్లు, బౌన్సర్లు, వ్యక్తిగత సిబ్బంది, కళాకారులు, డీజే సిస్టం ఆపరేటర్స్, నడిచిన పాద యాత్రికులు, పాదయాత్ర క్యాంపు నిర్వహకులు 10లో..

# కాంగ్రెస్ సభలో అబద్ధాలు, అవాస్తవాలు మాట్లాడారు

- కేసీఆర్‌పై, పువ్వాడపై వ్యక్తి గత విమర్శలు
- రాహుల్‌వి అవగాహన లేని వ్యాఖ్యలు
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్




వివరాలు 2లో..

# కాంగ్రెస్ సభలో అబద్ధాలు, అవాస్తవాలు మాట్లాడారు

## కేసీఆర్‌పై, పువ్వాడపై వ్యక్తి గత విమర్శలు –రాహుల్‌వి అవగాహన లేని వ్యాఖ్యలు

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్



**ఖమ్మం, జూలై 3(మనం బ్యూరో) :** రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ఖమ్మం జిల్లా వేదికగా కాంగ్రెస్ పార్టీ సభ నిర్వహించి అబద్ధాలు, అవాస్తవాలు మాట్లాడి తమపై లేనిపోని విమర్శలు చేశారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ పేర్కొన్నారు. ఖమ్మంలోని తెలంగాణ భవన్‌లో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకేమి చేస్తారో చెప్పకుండా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ముఖ్యమంత్రి కెసిఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడానికే సభ జరిపినట్లు తెలుస్తోందన్నారు. రాహుల్ గాంధీ రాష్ట్రంపై అవగాహన లేకుండా పర్యటన చేసేందుకు వచ్చారనడానికి వారి వ్యాఖ్యలే నిదర్శనమన్నారు. తాము అధికారానికి వేస్తే పోడుసాగుదారులకు హక్కులు ఇస్తా అని రాహుల్ చెప్పారని, ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో గిరిజన, ఆదివాసీ కి చెందిన 4 లక్షల ప్రజలకు పోడు పట్టాలు ఇచ్చారని, ఆమాత్రం కూడా తెలుసుకోకుండా మాట్లాడడం సిగ్గు చేటని విమర్శించారు. బిఆర్ఎస్ ఏ పార్టీకీ బీ టీమ్ గా వుండదని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే ఏ టీమ్ గా వుంటుందని చెప్పారు. బీ టీమ్ గా వుండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకత కోసం బీజేపీకి బీ టీమ్ గా వుందని, ఈ విషయం గుజరాత్ ఎన్నికల సమయంలో తేలిపోయిందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను తగ్గిస్తూ ఢిల్లీ ఆర్డినెన్సు తీసుకొస్తే ఈ విషయంలో కాంగ్రెస్ ఇప్పుడి వరకు తమ వైఖరి ప్రకటించలేదని విమర్శించారు. గుజరాత్ ఎన్నికల సమయంలో గుజరాత్‌లో భారత్ జోడో యాత్ర జరుపకుండా మధ్య ప్రదేశ్ కు వెళ్లారని, అంటే మీరు బీజేపీ కి బీ పార్టీ కాదా ? బీజేపీ కి సహకరించడానికి వెళ్ళలేదని ప్రజలు అనుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ జిల్లా ప్రజలు అందరూ కెసిఆర్ వైపే వున్నారని, మీ సభకు వచ్చిన జనమే దానికి నిదర్శనమని అన్నారు. ఇదే రేవంత్ రెడ్డి స్కాం గ్రేస్ అని పేరు పెట్టింది ఈయన, తెలంగాణ ప్రజల ప్రాణాలు తీసిన బలి దేవత సోనియా అని అన్నది కూడా ఈ రేవంత్ రెడ్డేనని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో మాట్లాడుతున్నారు.. 82 కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల కుంభకోణం అని అంటున్నారు ఎలా సాధ్యం ...? అని ప్రశ్నించారు. కోమటి రెడ్డి వెంకటరెడ్డి వాళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, కేటీఆర్ నీ అరే అని సంబోధిస్తావా...? తాము తలచుకుంటే హైదరాబాద్, నల్గొండ , ఖమ్మం లో తిరగలేవని హెచ్చరించారు. బిఆర్ఎస్‌లోకి వస్తా అని బేరసారాలు చేసింది మీరు కాదా, తమ్ముడిని గెలిపించడానికి విదేశాలకు వెళ్లి బీజేపీ కి ఓటు వేయమని చెప్పినోడివి నువ్వు కాదా..? గుర్తు చేశారు. కుటుంబ పాలన అంటున్నారు. మరి మీది అర్హత లేకున్నా పార్టీ నడుపుతుంది మీరు కాదా.? నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ఆ కుటుంబంలో పుట్టడమే అర్హతా, రాహుల్‌కు ఏ అర్హతలు వున్నాయో చెప్పాలన్నారు. పిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలలు కలలగానే మిగిలిపోతాయని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించి డిసెంబర్ లో బిఆర్ఎస్ పార్టీ విజయోత్సవం ఇంతకంటే ఘనంగా ఖమ్మంలో జరుపుతామని తెలిపారు. ఈ సమావేశంలో నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు , సుడా చైర్మెన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర్లు, జిల్లా యువజన అధ్యక్షులు చింత నిప్పు కృష్ణ చైతన్య, కార్పొరేటర్ కమర్తపు మురళి, నాయకులు బంక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలమేంటో మరో మారు నిరూపితం

## తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్



**ఖమ్మం, జూలై 3(మనం బ్యూరో) :** తెలంగాణ జన గర్జన సభతో ఖమ్మంలో కాంగ్రెస్ బలం ఏంటో మరో మారు నిరూపితం అయిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపులో భాగంగా జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఖమ్మంలో ప్రారంభమైనప్పటి నుంచి సభ ముగించేంతవరకు కష్టపడిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ అధికారులు అధికార పార్టీకి కార్యకర్తల్లా వ్యవహరించి ప్రజాభిమానాన్ని అణచివేయాలని చూసినా ప్రజలు ఏమాత్రం లెక్క చేయకుండా సభకు హాజరయ్యారని, వారి గుండె ధైర్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అంచనాలకు మించి ప్రజలు హాజరయ్యారని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజా అభిమానాన్ని ఆపలేరని అన్నారు. తెలంగాణ జన గర్జన సభతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తాయని అన్నారు. ఇదే ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ సిద్ధాంతాలని అభిమానించి పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికీ జిల్లా కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారితో పాటు మైనార్టీ సెల్ జిల్లా నాయకులు సయ్యాధ్ ముజా హిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీను పాల్గొన్నారు.

# కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి



**దమ్మపేట, జూలై 3(మనం న్యూస్) :** దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దమ్మపేట తహశీల్దార్ స్వామి కి సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి మండల అధ్యక్ష కార్యదర్శులు నక్క నాగమణి సుంకుపాక ధర్మ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తంగెళ్ళమూడి శివకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ ఆదేశాలు ప్రకారం ఈ రోజున సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తాసిల్దారు కు మెమొరాండం ఇవ్వటం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకి మూడు ఎకరాల సాగు భూమి ఇస్తానని దళితులందరికీ కూడా దళిత బంధు ఇస్తానని వాగ్దానాలు చేసి అమలు చేయట్లేదని వాటిని అమలు చేసే వరకు దళితుల పక్షాన సిపిఐ పార్టీ కూడా పోరాటాలు చేస్తుందని నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూములు కట్టిచ్చేస్తానని సొంత స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తానని సాక్షాత్ ముఖ్యమంత్రి ప్రకటించారు కానీ ఇప్పటివరకు వాగ్దానాలు అమలు చేయలేదని తక్షణం ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వ్యవసాయ కార్మికులకు రోజుకి 600 రూపాయలు వేతనం ఇవ్వాలని రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని 57 సంవత్సరాలు నిండిన వారికి 5000 రూపాయలు పింఛన్ ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో వెంకటేష్ .మహిళా సంఘం నాయకురాలు తుపాకుల శాంతి .గాజుబోయిన కృష్ణవేణి. వీరలక్ష్మి .శ్రీను .నాగేశ్వరరావు .తోట శ్రీను .మురళి .తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీసును ఎంపీడీవోకు అందజేసిన పంచాయతీ జేఏసీ




**దమ్మపేట, జూలై 3(మనం న్యూస్) :** దమ్మపేట మండలంలోని 31 గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నోటీసును ఎంపీడీవో నాగేశ్వరరావుకు జేఏసీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్స్ యూనియన్ .ఏఐటీయూసీ నాయకులు వెంకీ ప్రభాకర్ గొర్రెపాటి బసవయ్య .సిఐటియు జిల్లా నాయకులు పిట్ల అర్జున్. మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు అనేక సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు ప్రభుత్వానికి అనేక సేవలు చేస్తున్న వాళ్ళ ప్రాణానికి తెగించి పనిచేస్తున్న ప్రభుత్వం పంచాయతీ కార్మికులను గుర్తించట్లేదని వారికి అరకొర వేతనాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని పంచాయతీ కార్మికులు పక్షాన అనేకసార్లు రాష్ట్ర స్థాయి నుంచి మండల స్థాయి అధికారుల వరకు ఎన్నోసార్లు మోమోరాండాలు ఇవ్వడం జరిగిందని అనేక పోరాటాలు చేయటం జరిగిందని అయినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవట్లేదు అని మాకు వేరే మార్గం లేక సమ్మెబాట పట్టాల్సి వస్తుందని ఈ సందర్భంగా ప్రతి పంచాయతీ .కార్మికులకు 24 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని .ఆరోగ్య భద్రత కల్పించాలని .ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని .ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించినారు జులై ఆరో తారీఖున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంచాయతీ కార్యాలయాల్లో మండల హెడ్ క్వార్టర్ లో సమ్మె బాట పట్టక తప్పట్లేదని ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల న్యాయమైన హక్కులను అమలు చేయాలని ఈ సందర్భంగా కోరినారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ పెరుమళ్ళ రాంబాబు తిమ్మరాజు అన్నవరం నరసమ్మ అన్ని పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

# రామయ్యకు విలువైన సిమెంటును అందజేసిన నాగార్జున సిమెంట్స్



**భద్రాచలం, జూలై 3( మనం న్యూస్):** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కు నాగార్జున సిమెంట్స్ లిమిటెడ్ యాజ మాన్యం రూ 50000 విలువైన సిమెంట్ బస్తాలను విరాళంగా అంద జేసింది. నాగార్జున సిమెంట్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విశిష్ట సిమెంట్స్ వస్తున్న నేపద్యంలో రామయ్యకు 151 బస్తాల సిమెంటును సోమవారం దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ వి. రవీంద్రనాథ్ కు లాంఛనంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సిమెంట్స్ తరపున ప్రతినిధులు పాల్గొన్నారు.

# రేపు మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పినపాక, జులై 03(మనం న్యూస్ ) :** రేపు పినపాక మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ కావ్య తెలియజేశారు. 11 కేవీపినపాక ఫీడర్ లో చెట్టు కొమ్మలను తొలగించుట దృష్ట్యా సీతంపేట, పినపాక, గోపాలరావు పేట, మారేడుగుడెం, ఉప్పాక,పొట్లపల్లి, తోగ్గడెం, గోవిందపురం, మడతన కుంట, నారాయణపురం, బోటిగూడెం, ఏరియాలకు ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడునని అలాగే 33 కేవీ ఈ.బయ్యారం ఫీడర్ లో చెట్టు కొమ్మలను తొలగించుట కొరకు ఈ. బయ్యారం సబ్ స్టేషన్ పరిధిలో , జానంపేట సబ్ స్టేషన్ పరిధిలో గల అన్ని ప్రాంతాలకు మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:15 గంటల వరకు సింగిల్ ఫేజ్ మాత్రమే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## బోరు రిపేరు చేయించి నీటి సమస్య తీర్చిన సర్పంచ్

**పినపాక,జులై 03(మనం న్యూస్ ):** మండలంలోని ఉప్పాక గ్రామపంచాయతీ ఎన్టీఆర్ కాలనీ లో సర్పంచ్ పూణెమ్ సుజాత చెడిపోయిన చేతిపంపును బాగు చేయించారు. ప్రజలకు తాగునీరు ఇబ్బంది లేకుండా



ప్రజల నుండి సమస్య తెలిసింది వెంటనే స్పందించి చేతిపంపును బాగు చేయించిన సర్పంచ్కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ పనులు ముందస్తుగా చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి వద్ద పారిశుద్ధ్యం పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని ఇంటి చుట్టు శుభ్రంగా ఉంటేనే మనం మంచి ఆరోగ్యంగా ఉంటామని అని సూచించారు. ఇంట్లో నీటి నిల్వలు ఉంచకుండా చూడాలని అన్నారు. ఆరోగ్యవంతమైన కుటుంబాల కోసం ప్రతి కుటుంబం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైడ్ కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ ను చల్లించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంటుపల్లి రామారావు, వార్డు మెంబర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ లు పంపిణీ

**ఆళ్లపల్లి, జులై 3 (మనం న్యూస్):** సంపత్ నగర్, మోట్లగూడెం , అనంతోగు, పాతూరు గ్రామాలనుండి సుదూర ప్రాంతాలలోని పాఠశాలలకు ప్రయాణం సాగించే విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత బస్ పాస్ కొత్తగూడెం



డిపో మేనేజర్ బాణాల వెంకటేశ్వర్లు జారీ చేశారు వాటిని సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరన్న విద్యార్థులకు అందజేశారు, విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు పంపిణీ చేసిన డిపో మేనేజర్ కు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు డిపో కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నోటు పుస్తకాల వితరణ

**మధిర,జూలై3(మనం న్యూస్):** ఖాజీపురం ప్రాథమిక పాఠశాలలో ఎస్టీఎఫ్ నాయకులు కమాల్, గ్రామ ఉపసర్పంచ్ ఆయేషా ఆర్థిక సహాయంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు ,పెన్సిల్లు అందించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన





రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎండీ రఫీ ని ఆయేషా కమాల్ దంపతులు, పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ , ఉపాధ్యాయులు బిక్షం రెడ్డి , గ్రామ సెక్రటరీ ఖాజా, అంగన్వాడి టీచర్ పైమున్నిసా, గ్రామ పెద్దలు గౌసుద్దీన్,ఖాజా, పాల్గొన్నారు.

## సీఐ మురళి ఆధ్వర్యంలో ట్రైనీ ఐపీఎస్ ఘనంగా జన్మదిన వేడుకలు

**మధిర,జూలై3(మనం న్యూస్):** మధిర పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ట్రైని ఐపీఎస్ అధికారి అవినాష్ కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం మధిర సీఐ వడ్డేపల్లి మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సోమ సతీష్ కుమార్ ,రూరల్ ఎస్సై రఫీ , స్టేషన్ సిబ్బంది సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐపిఎస్ అధికారి కేక్ కట్ చేసారు. సర్కిల్ పరిధిలోని అధికారులు,స్టేషన్లోని సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



## పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన కేసీఆర్

### -- రాసింది చదివితే సమస్యలు పరిష్కారం కావు
### --మేము ఇచ్చిన పథకాలను మళ్లీ ప్రకటించడం హాస్యాస్పదం
### --బ్రహ్మచారిగా ఉండడం వల్లే రాహుల్ గాంధీకి పరిపక్వత రాలేదు
### – పోడు పట్టాల పంపిణీలు ఎమ్మెల్యే రాములు నాయక్



**కారేపల్లి, జులై3 (మనం న్యూస్) :** పోడు సమస్యను తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు శాశ్వత పరిష్కారం చూపారని వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ అన్నారు. సోమవారం కారేపల్లి లోని లక్ష్మీనరసింహ గార్డెన్లో పోడు భూముల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింగరేణి మండల అభివృద్ధి అధికారి ఎం చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ సభలలో ఎవరో రాసి ఇచ్చింది చదివితే సమస్యలు పరిష్కారం కావన్నారు. ఇప్పటికే కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ప్రకటించిన, అమలు చేస్తున్న పథకాలను మరచిపోయి అవే పథకాలు అధికారంలోకి వస్తే మేము సైతం అమలు చేస్తామని ఖమ్మం సభలో రాహుల్ గాంధీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బ్రహ్మచారిగా ఉండడంవల్లనే రాహుల్ గాంధీకి ఇప్పటివరకు పరిపక్వత రాలేదని, ఖమ్మం సభలో రాహుల్ గాంధీ ప్రసంగం విన్న ప్రజలు ఈ విధమైన భావనకు వచ్చారన్నారు. ప్రజారంజక పాలన అందిస్తే ప్రజలే గుండెల్లో పెట్టుకుంటారని నేడు కేసీఆర్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలందరూ గుండెల్లో పెట్టుకున్నారని అందుకోసమే రెండవసారి మొదటిసారి కంటే ఎక్కువ స్థానాలు ఇచ్చారని రాబోయే ఎన్నికల్లో సైతం ఈ రెండు పర్యాయాల కంటే ఎక్కువ స్థానాలు అందించి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఆశీర్వదిస్తారన్నారు. ఖమ్మం సభలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ముందుగా కాంగ్రెస్ పాలిత ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో ఇవ్వాలని హితవు పలికారు. సింగరేణి మండల వ్యాప్తంగా 2,101 పోడు వచ్చాయన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలత మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అన్ని మండలాలలో పోడు సర్వే, గ్రామ సభలు జరుగుతున్నప్పుడు కొన్ని ఇబ్బందులు తలెత్తాయని సింగరేణి మండలంలో ప్రశాంతంగా పోడు పట్టాల సర్వే కార్యక్రమం జరిగిందన్నారు. అందుకు కృషిచేసిన ప్రజాప్రతినిధులు, అడవి హక్కుల కమిటీ బృందం, అధికారులను అభినందించారు. గిరి వికాస్, ఆది ఆదర్శ గ్రామ యోజన లాంటి అనేక పథకాలతో ప్రభుత్వం ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తుందని ఈ కార్యక్రమాలను ప్రజలు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల ఎంపీపీ మాళోత్ శకుంతల కిషోర్, జడ్పిటిసి వాంకుడోత్ జగన్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సహకార పరపతి సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, తహసిల్దార్ తూమాటి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్ద బోయిన ఉమాశంకర్, సర్పంచులు ఎంపీటీసీలు, బిఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏన్కూరులో ఘనంగా గురు పౌర్ణమి



**ఏన్కూరు, జులై 3(మనం న్యూస్):** ఏన్కూరులో గురు పౌర్ణమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్రభాతసేవ, కాగడ హారతి, పంచామృత అభిషేకం, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణ, వివిధ రకాల పూలతో తయారు చేసిన గజ మాలతో అలంకరించారు. భక్తులచే సామూహిక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు మేడూరి రంగాచార్యులు, మేడూరి కిరణ్ కుమార్ చార్యులు, మేడూరి కిషోర్ కుమార్ చార్యులు, సాయి బాబా మందిర వ్యవస్థాపకులు ఆవుల నరసయ్య, మందిర నిర్వహణ కమిటీ శాశ్వత సభ్యులు సూరపనేని రవీంద్ర బాబు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కాళ్లూరి సుధాకర్ రావు, ఆవుల విజయభాస్కరరావు, పాలేటి సుజాత, ఎనగంటి రామకోటేశ్వరరావు, కొల్లా వెంకటేశ్వరరావు, ఆవుల సాయి కోవిద్, వరలక్ష్మి, రాయల రామలింగం, సాయిబాబా ఉత్సవ నిర్వహణ కమిటీ ముదిగొండ నాగేశ్వరరావు, నారాయణదాసు నరసింహారావు, బాబురావు, భక్తులు పాల్గొన్నారు.

## అర్హులైన మేదరులకు బీసీ రుణాలు ఇవ్వాలి

### --ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన మేదరులు

**కారేపల్లి, జులై3 (మనం న్యూస్) ;** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ రుణాలలో భాగంగా అర్హులైన మేదరులందరికీ బీసీ రుణాలు మంజూరు చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వాసం నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట తమ కులవృత్తిని చేసుకుంటూ మేదరులు నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి మండల ప్రచార కార్యదర్శి



పిల్లి వెంకటేశ్వర్లతో కలిసి ఆయన మాట్లాడుతూ కులవృత్తులకు రుణాలు ఇస్తామని చెప్పారని, నేడు మండలంలోని మేదరులందరూ అనర్హుల అంటూ రుణాలు ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. కులవృత్తినే జీవనోపాధిగా చేసుకుని తట్టలు, బుట్టలు, చాటలు, ఇతర గృహోపకరణాలు తయారు చేసుకొని విక్రయిస్తూ జీవిస్తున్న మండలంలోని మేదర్లను పరిగణలోకి తీసుకోవాలన్నారు. అర్హులైన అందరిని విచారణ చేయకుండా అనర్హులుగా అధికారులు ప్రకటించడం శోచనీయమన్నారు. మరల విచారణ చేసి వృత్తి పని నిజాయితీగా చేసుకుంటున్న అర్హులైన మేదరులందరికి రుణాలు మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే రాములు నాయక్ ను కలిసి తమ సమస్యను విన్నవించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల అధ్యక్షుడు కోణం వెంకటేశ్వర్లు, కార్యదర్శి యనమలగండ్ల రవి, నాయకులు అంకొలు శ్రీనివాసరావు, వాసం వెంకటేశ్వర్లు, నరసింహారావు, పోతు రవికుమార్, పోతు శ్రీరాములు, పోతు రఘుకుమార్, పోతు రాజేశ్వరరావు, పోతు వెంకటేశ్వర్లు, చింత సాయి పాల్గొన్నారు.

## ప్లాంటేషన్ ప్రత్యామ్నాయ భూమి చూపాలని ఎమ్మెల్యేకు వినతి

**కారేపల్లి రూరల్, జూలై3 (మనం న్యూస్) :** అటవీ అధికారులు మొక్కలు నాటిన భూములకు ప్రత్యామ్నాయ భూములు చూపిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ వైరా శాసనసభ్యులు రాములు నాయక్ కు సోమవారం సిపిఎం శ్రేణులువినతిపత్రం అందజేశారు. ఊట్కూరు బీట్ కు చెందిన మండల పరిధిలోని ఎర్రబోడు, మాణిక్యారం, గుడి తండా గ్రామాలకు చెందిన గిరిజన భూములను మూడు సంవత్సరాల క్రితం అటవీ అధికారులు ప్లాంటేషన్ కోసం తీసుకున్నారని అందుకు ప్రత్యామ్నాయంగా మరొక భూమిని చూపిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇదివరకు ఆ భూమిని చూపించకుండా సాగు చేసుకుంటున్న భూమిలో రానివ్వకుండా గిరిజనులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తక్షణమే ప్రత్యామ్నాయ భూమిని చూపించాలని కోరారు. గిరిజనేతరులకు సైతం పోడుభూమిపై హక్కులు కల్పిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని ఆ హామీ మేరకు గిరిజనులకు సైతం పోడు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కుందనపల్లి నరేంద్ర, నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, వజ్జా రమారావు తదితరులు పాల్గొన్నారు




## నూతన సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**ఏన్కూరు, జూలై 3(మనం న్యూస్):** మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామంలో నూతన సిసి రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ దుగ్గిరాల మొుత్తమ్మ ఉప సర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు సోమవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలోని బొడ్రాయి సెంటర్ నుంచి చిలువేరు సుబ్బారావు ఇంటి వరకు రూ.5 లక్షలతో ఒక రోడ్డు, ఉదరపు అప్పారావు ఇంటి నుంచి గోనే రవీందర్ రెడ్డి ఇంటి వరకు రూ.5 లక్షలతో మరో రోడ్డుకు నిధులు మంజూరయినట్లు వారు తెలిపారు. దీంతో నూతన సిసి రోడ్లకు వారు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బట్టు హనుమంతు రెడ్డి, పొరల నాగేశ్వరరావు, విజయ, చేతుల సాయమ్మ, కో ఆప్షన్ సభ్యులు రేళ్ళ సుబ్బయ్య, గ్రామ పెద్దలు మందడపు కృష్ణయ్య, మందడపు నరసయ్య, దొడ్డపనేని లక్ష్మయ్య, కూరపాటి నరసింహారావు, ఉదరపు నాగేశ్వరరావు, సిలువేరు సుబ్బారావు, రామారావు, చేతుల వెంకన్న, గాలి వెంకటేశ్వర్లు, మేటికల నారాయణ, కాసిమల్ల వినోద్, దుంపల చిన్నప్ప, కోట సురేష్ పాల్గొన్నారు.




## హకీంపేట స్పోర్ట్స్ ప్రవేశాలకు పోటీలు

**ఏన్కూరు, జూలై 3(మనం న్యూస్):** హైదరాబాద్ హకీంపేట స్పోరట్స్ ప్రవేశాల కోసం మండలస్థాయి క్రీడా పోటీలను సోమవారం స్థానిక గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలను ఎంఈఓ దుగ్గిరాల జయరాజు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, హైస్కూల్ హెచ్ఎం శైలా ప్రారంభించారు. 4, 5 తరగతి చదువుతున్న 52 మంది బాలురు, 36 మంది బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిడి చిన్నబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, శ్రీరాములు, శోభన్, లక్ష్మణ్, రామారావు, వీరన్న, ప్రసాద్, ఓం ఆదిత్య గాయత్రి పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి రమేష్ పాల్గొన్నారు.



## జన గర్జన సభను విజయవంతం చేసిన ప్రజలకు అభినందనలుః చావా శివరామకృష్ణ

**తిరుమలాయపాలెం, జులై 3 (మనం న్యూస్) :** తెలంగాణ జనగర్జన సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ శ్రేణులకు పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చావా శివనామకృష్ణ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ తిరుమల పాలెం మండలాల నుండి భారీగా తరలిన ప్రజలకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ సభలో శ్రీనన్న కాంగ్రెస్‌లో చేరడం సంతోషదాయకమన్నారు. తిరుమలాయపాలెం మండలం నుండి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులకు శీనన్న అభిమానులకు అభినందనలు తెలిపారు.



## జిపి కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు

### 6 న రాష్ట్ర వ్యాప్త సమ్మెపై ఎంపీఓకు నోటీసు

**నేలకొండపల్లి, జూలై 3(మనం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. జిపి కార్మికుల సమస్యలపై ఈ నెల 6న జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెపై సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపీఓకు నోటిస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరలతో ప్రభుత్వం అందిస్తున్న వేతనాలు ఏమాత్రం సరిపోక పిల్లల చదువులు, కుటుంబ ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరకొర వేతనాలు అందిస్తూ వారి చేత వెట్టిచాకిరి చేయించుకుంటూ శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో తక్షణమే వారిని పర్మినెంట్ చేసి కనీస వేతనం 19500 రూపాయలు ఇవ్వాలని, జీవో నెంబర్ 51 ద్వారా ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, కారు డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లకు 15,600 రూపాయల వేతనం చెల్లించాలని కోరారు. కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, జిపి కార్మికులకు అన్ని కార్మిక చట్టాలను వర్తింపజేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న కాలంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ కార్మికులు కందుల బాబు, రహమతుల్లా, బొడ్డు ఆంజనేయులు, లక్కం రామారావు, నాగరాజు, ఎస్ సైదులు, అనిత తదితరులు పాల్గొన్నారు.



## విద్యతోనే ఉన్నత లక్ష్యాలు

### – పరిశ పుల్లయ్య విద్యారంగ సేవలు అభినందనీయం: ఆర్సివో ప్రత్యూష

### పిఎస్ఆర్ ట్రస్టు ఆర్థిక చేయూత



**ఖమ్మం, జూలై 3(మనం న్యూస్) :** విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలమని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య తెలిపారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. సోమవారం ఖమ్మంలోని అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఐఐటిలో స్థానం సంపాదించిన విద్యార్థులకు పిఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఒక్కొక్కరికీ రూ. 20వేల ఆర్థిక సాయం అందించారు. రఘునాథపాలెం గ్రామానికి చెందిననిరుపేద బాలిక బుట్టి కీర్తిప్రియ గురుకుల కళాశాలలో చదివి ఐఐటి కాన్పూర్లో సీటు సంపాదించింది. ఈమె నిరుపేద దళిత కుటుంబానికి చెందినది కావడం, ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో ట్రస్టు తరుపున రూ. 20వేల చెక్కును పరిశ పుల్లయ్య అందజేశారు. ఇదే కళాశాలలో చదివి తెల్దారుపల్లి గ్రామానికి చెందిన పాము యశస్విని ఐఐటి పాల్కాడ్లో స్థానం సంపాదించింది. ఈమెకు కూడా ట్రస్టు తరుపున రూ. 20వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి కోసం ట్రస్టు కృషి చేస్తుందన్నారు. ఉత్తమ విద్యార్థులకు ఆర్థికంగా దన్నుగా నిలవడం విద్యాలయాలలో మౌలిక వసతులు కల్పించడం ధ్యేయంగా పిఎస్ఆర్ ట్రస్టు పని చేస్తుందన్నారు. ఆర్ సి వో కొత్తపల్లి ప్రత్యూష మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ ఒక్క కళాశాలలోనే దాదాపు 15మందికి భారీగా ఆర్థిక సాయం అందజేశారని వారి ఆర్థిక సాయంతో అనేక మంది ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని ఆమె తెలిపారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారికి చేయూత నిచ్చేందుకు పిఎస్ఆర్ ట్రస్టు మార్గదర్శిగా వ్యవహరిస్తుందని ఆమె తెలిపారు. విద్యా దానం ఎంత గొప్పదో విద్యను అభ్యసించేందుకు ఊతగా నిలవడం కూడా అంతే గొప్ప విషయమని ప్రత్యూష తెలిపారు. కళాశాల విద్యార్థులకు దన్నుగా నిలవడమే గాక విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్న పరిశ పుల్లయ్యను అధికారులు, అధ్యాపక సిబ్బంది గురు పౌర్ణమి సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చావా జ్యోతి, అధ్యాపకులు దామాల రాంకోటి, పాషా, బోసు, వెంకటేశ్వరరావు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె నోటీసు

**తిరుమలాయపాలెం, జులై 3 ( మనం న్యూస్) :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూలై ఆరో తారీకు నుండి నిరవధిక సమ్మె చేస్తున్నామని సమ్మె నోటీసును తిరుమలాయపాలెం ఎంపీడీవో జయరాంకు సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ వసపంగు వీరన్న మాట్లాడుతూ జేఏసీ ఆధ్వర్యంలో గత తొమ్మిది సంవత్సరాల కాలము నుండి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అనేక రూపాలలో ధర్నాలు నిరసనలు చేసినప్పటికీ ప్రభుత్వము నుండి ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అందుకే తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలోకి వెళుతున్నారని వారన్నారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారము గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని కారోబారు బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల కష్టాన్ని గుర్తించి స్వీపర్లకు 15900 కారోబార్లకు 19,500 వేతనాలుగా చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎండి పాషా మీగడ సైదులు సుంచు ఎల్లయ్య మాచర్ల శ్రీను జిల్లా ఉప్పలయ్య బేతమల్ల మాదారు టీ గోపి మామిడాల ప్రసాదు కొమ్ము రవి బాబు ఎన్ పుల్లయ్య కే భిక్షం రమేషు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మతం పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీ...

**ఖమ్మం, జూలై 3(మనం న్యూస్) :** భారత దేశంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం వస్తే మతల మధ్య చిచ్చు పెట్టి మతోన్మాదం పెరిగి దేశ అంతా అల్లకల్లోలం కావడం ఖాయమని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పిట్టల రవి ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, ఖమ్మం అర్బన్ కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజు రాజకీయ శిక్షణా తరగతులు సోమవారం ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగాయి. టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ అధ్యక్షతన జరిగిన క్లాస్ లో పిట్టల రవి మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా బిజెపి ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ , ఆర్ఎస్ఎస్ ఈ రెండు కవలు పిల్లలు అని, ఆర్ఎస్ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో బీజేపీ కి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని వెళ్ళాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, నాయకులు ఎస్కె మీరా సాహిబ్, ఉపేంద్ర పాల్గొన్నారు.




## అన్యాయం ఎక్కడుంటే హనుమంతు అక్కడే ఉంటాడు

### ధరణి అక్రమాలపై సహించేది లేదు
### వేల ఎకరాల పేదల భూములు మాయం




**ఖమ్మం, జూలై 3(మనం బ్యూరో) :** అన్యాయం ఎక్కడ జరిగితే హనుమంతరావు అక్కడే ఉంటాడని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రాజ్యసభ మాజీ సభ్యులు వి హనుమంతరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ధరణి పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం వేల ఎకరాల భూములను పెద్దలకు కట్టబెట్టారని ఆరోపించారు. ఆనాడు ఇందిరా గాంధీ ప్రధాని గా ఉన్నప్పుడు దున్నే వాడిదే భూమి అని వందల ఎకరాలు భూమి ని పేదలకు పంచి పెడితే నేడు బీఆర్ఎస్ ఆ భూములు లాక్కుంటుందని అన్నారు. కీసర ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో పేద రైతులకు జరుగుతున్న అన్యాయం పై పోరాటం చేస్తామని హెచ్చరించారు. కోర్టులో పెండింగ్ ఉన్న భూముల పై పాస్ పుస్తకాలు చేసే అధికారం ఎక్కడిది అని అన్నారు. కోర్టు లో విచారణ జరుగుతున్న భూములకు పాస్ పుస్తకాలు పుట్టించి దొరలకు పంచి పెడుతున్న బీఆర్ఎస్ పతనం అవ్వక తప్పదని ఆయన అన్నారు.ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో వందల ఎకరాల భముల్లో అక్రమ వెంచర్లకు అనుమతులు ఇస్తు పేదల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిర గాంధీ పంచి పెట్టిన భూములు ను కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పై ఉందని ఆ భూములను తిరిగి పేదలకు పంచి పెట్టాలని అన్నారు. లేదంటే కాంగ్రెస్ పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు హుస్సేన్, జెడ్పీటిసి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇల్లందులో పివైఎల్ రాష్ట్ర మహాసభలు




**తిరుమలాయపాలెం, జూలై 3 (మనం న్యూస్):** జులై 4,5 తేదీలలో ఇల్లందు పట్టణంలో జరిగే ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర 8వ మహాసభలకు యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పివైఎల్ జిల్లా కార్యదర్శి గౌర్రెపాటి రమేష్ అన్నారు. సోమవారం పివైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం కోరుతూ తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం లో గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో పాలకులు వైఫల్యం చెందారన్నారు. సమాజంలో దోపిడీ, పీడన,అసమానతలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే గత ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్ పోరాట కర్తవ్యలను రూపొందించుటకు జరుగుతున్న ఈ మహాసభల సందర్భంగా జూలై 4 న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని,,5న వివిధ జిల్లాల ప్రతినిధులతో ప్రతినిధుల సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా కోశాధికారి శబ్బీర్ గాదె శ్రీను, రవి, గోకినపల్లీ రమేశ్, నవీన్ ,అరుణ, యాస్మీన్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతి కార్మికుల వేతనాలు పెంచాలని వినతి



**కూసుమంచి, జూలై 3 (మనం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి వెంటనే పర్మినెంట్ చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను డిమాండ్ చేస్తూ, ఎంపీడీవో కి ఐఎఫ్టియు కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. గ్రామపంచాయతీ కార్మికులను ఉద్దేశించి తెలంగాణ రాష్ట్రఇఫ్ట జేఏసీ మెంబర్ కొమ్ము అశోక్ మాట్లాడుతూ జూన్ 17 తేదీన రాష్ట్ర పంచాయతీ కమిషనర్ని రాష్ట్ర జేఏసీ నాయకత్వం ఆధ్వర్యంలో కలిసి కార్మికుల సమస్యల్ని వివరించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న సుమారు 50 వేల కార్మికుల్ని వెంటనే క్రమబద్ధీకరించాలని, పిఎఫ్, ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాద బీమా 10 లక్షలు పోస్ట్ ఆఫీసులో కట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయితివర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కార్యదర్శి జంగిలి. నారాయణవెంకట్ నల్లగా టీ ప్రవీణ్ నలగాటి ఉపేందర్ గోపే బిక్షం మునుగంటి సాయి భరత్ పిట్టల వీరయ్య గంజి నాగేశ్వరరావు కుక్కరేని గురవయ్య కొత్తపల్లి అచ్చాలు వెంకటేశ్వర్లు భుఖ్య రమేష్ అధ్యక్షులు కొమ్మ అశోక్ ఉపాధ్యక్షులుకురట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన దెందుకూరు విద్యార్థులు

### అభినందనలు తెలిపిన సర్పంచ్ కోట విజయశాంతి





**మధిర, జూలై 3(మనం న్యూస్):** త్రిబుల్ ఐటీ ఫలితాలు గురువారం వెలువడినాయి. ఈ ఫలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దెందుకూరు విద్యార్థులు గంజి బేబీ శ్రీలేఖ, షేక్ సమీరా బేగం ఎంపికై బాసర త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సాధు సమాధానం తెలియజేశారు. పదవ తరగతి ఫలితాల్లో మంచి ప్రతిభ చూపటమే కాకుండా త్రిబుల్ ఐటీకి ఎంపిక కావడం పట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ కోట విజయశాంతి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శ్రీ బోశెట్టి గోపాల్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## బాసర ఐఐఐటికి ఆదర్శ కళాశాల విద్యార్థిని



**కారేపల్లి, జూలై3 (మనం న్యూస్) :** కారేపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థిని సపావట్ సింధు బాసర ఐఐఐటీ లో ప్రవేశం లభించినట్టు ప్రిన్సిపల్ ఎండి అక్తర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల వెల్లడించిన పదో తరగతి ఫలితాల్లో పాఠశాలకు చెందిన సభావటసింధు 9.7 గ్రేడ్ పాయింట్లు సాధించింది. ఈ క్రమంలో బాసర ఐఐఐటిలో చదివేందుకు దరఖాస్తు చేసుకుంది. సోమవారం వెలువడిన ఫలితాలలో సింధు ప్రవేశం సాధించింది. ఇప్పటికే పాఠశాలకు చెందిన ఎంతో మంది విద్యార్థులు ఐఐఐటి ల్లో సీట్లు సాధించినట్లు తెలిపారు. సింధుకు సీటు రావడంతో పట్ల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## టీ టైమ్ వద్ద సందడి చేసిన ఎమ్మెల్యే కందాల



**ఖమ్మం రూరల్, జూలై 3 (మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం ముగించుకొని కూసుమంచి వచ్చిన ఎమ్మెల్యే కందాళ బస్టాండ్ సెంటర్ లోని టీటైమ్ వద్ద అందరితో కలిసి సరదాగా టీ తాగుతూ అక్కడ ఉన్న వారితో ముచ్చటించారు. ఎమ్మెల్యే అనే భావన లేకుండా ప్రజలతో మమేకమవ్వడంతో అక్కడ ఉన్న వారంతా సంతోషం వ్యక్తం చేశారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మధిర,జూలై3(మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లిలో అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ , సీడ్స్ కార్పోరేషన్ చెర్మన్ కోండబాల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా డంపింగ్ యార్డ్ కు వెళ్ళే రోడ్ 93 లక్షల విలువ చేసే సీసీ రోడ్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం నూతన బస్తీ దవాఖాన ను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ఎంఓ మాలతి, మున్సిపల్ చైర్ పర్సన్ మొండి తోకలతా జయకర్, జిల్లా రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, వైస్ చైర్ పర్సన్ విద్యాలత వెంకటరెడ్డి, ఎంపీపీ మెండెం లలిత, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా పంతులు నాయక్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం రూరల్, జూలై 3(మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మాజీ కార్యదర్శి సీనియర్ బిఆర్ఎస్ నాయకులు తేజవత్ పంతులునాయక్ జన్మదిన వేడుకలు అన్నం ఫౌండేషన్ లో ఘనంగా నిర్వహించారు. దాదాపు 300 మంది మానసిక దివ్యాంగులకు అనాథలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తోట వీరభద్రం తమ్మినేని నవీన్ మాలోత్ భోజ్యా నాయక్ పోలూరి రమేష్ గునీగంటి సురేష్ మద్దెల విజయ్ చీకటి శ్రీను భానోత్ సీతారాం ఉదర భాస్కర్ అక్కిరాజు నరేష్ గుగులోత్ గణేష్ ఉపేందర్ వెంకటేష్ సైదులు బానోత్ అశోక్ జంగం వెంకయ్య వెలేటి నాగిరెడ్డి గోవర్ధన్ గౌడ్ వేగనాటి మహేష్ తదితరలు పాల్గొన్నారు...

# ఏఎంసి చైర్మన్, పాలకమండలి ప్రమాణ స్వీకారం



**మధిర,జూలై3(మనం న్యూస్):** మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌తో పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మధిర మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా తాతా మధుసూదన్ రావు, విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరయ్యారు. చైర్మన్‌గా బంధం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ గా ఇటికల సత్యనారాయణ రెడ్డి, నూతన పాలకమండలి చే వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ప్రమాణస్వీకారాన్ని చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజా ప్రతినిధులు రైతులు తమ పంటలను అమ్ముకునే సమయాల్లో ఏ సమస్యలు ఉన్న చైర్మన్, పాలకమండలి పక్షపాతం లేకుండా పరిష్కరించాలని, రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మదిర మున్సిపల్ చైర్మన్ మొండితోక లతా జయకర్ , చైర్మన్ శీలమిద్యాలత వెంకటరెడ్డి,రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, నాయకులు బొమ్మెర రామ్మూర్తి, ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు, మధిర బోనకల్ ఎర్రుపాలెం మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మూడు మండలాల ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు మొదలైన వారు భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కేసీఆర్‌కు, కేటీఆర్‌కు చిత్రపటాలు అందచేత

**సత్తుపల్లి టౌన్, జులై 3 ( మనం న్యూస్ )** : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో భాగంగా రైతు దినోత్సవం నాడు కొత్తూరు రైతు వేదిక వద్ద సత్తుపల్లి పట్టణానికి చెందిన చిత్రకారుడు గొడ్డిటి బాలకృష్ణ, వారి కుమార్తె సాయి శ్రీ, నర్రా సౌమ్య, తోట సోజన్యలు నవధాన్యాలతో (కందులు, పెసలు, ఉలవలు, నువ్వులు, అలసందలు, బొబ్బర్లు, మినుములు, వరి ధాన్యం, శెనగల), పెన్సిల్ ఆర్ట్ తో రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాన్ని, కేటీఆర్, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి , సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య చిత్రపటాలను చిత్రీకరించి ప్రదర్శించారు. వాటిని హైదారాబాద్ నందు ముఖ్యమంత్రి కేసీఆర్ ని, మంత్రి కేటీఆర్ ని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అధ్వర్యంలో కలిసి నవధాన్యాలతో చిత్రీకరించిన చిత్రపటాలను బాలకృష్ణ, కుమార్తె సాయి శ్రీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, పెనుబల్లి మండల జడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు తదితులున్నారు.





# జన గర్జన సభకు పిండిప్రోలు నుండి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

## కాంగ్రెస్ మండల నాయకులు దొడ్డ గురవయ్య చామకూరి రమేష్



**తిరుమలాయపాలెం, జూలై 3 (మనం న్యూస్) :** ఖమ్మం జిల్లాలో ఆదివారం జరిగిన తెలంగాణ జన గర్జన సభకు మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామం నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులతో పాటు పలు పార్టీల నుండి ప్రజలు తరలి వెళ్లారు ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు దొడ్డ గురవయ్య చామకూరి రమేష్ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వ ప్రభుత్వ భూములను అంగట్లో సరుకుల అమ్మేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని వారన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని వారన్నారు ఖమ్మంలో జరిగిన జన గర్జన సభకు పిండిప్రోలు గ్రామం నుండి 32 ఆటోలు డీసీఎం రెండు ద్విచక్ర వాహనాలు 50 వాహనాలలో సుమారు వెయ్యి మంది ప్రజలు తరలి వెళ్లినట్లు మరి తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా అలాంటి మీటింగు ఎప్పుడు జరగలేదని వారు అన్నారు. మునుముందు ఏ కార్యక్రమం అయినా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పాలేరు డివిజన్ నాయకులు చావా శివరామకృష్ణ రామ సహాయం నరేష్ రెడ్డి బెల్లం శ్రీనివాస్ కొప్పుల అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి శక్తివంచ లేకుండా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారి సమక్షంలో బిఆర్ఎస్ తో పాటు పలు పార్టీ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో చామకూరి శ్రీనివాస్ రావూరి యాకూబ్ రావు జాల నాగేశ్వరావు జాల సత్యం షేక్ సోను చామకూర శేఖర్ జాల వెంకటేశ్వర్లు జాల లింగస్వామి పూజల సహదేవ పూజల రామయ్య పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ జాతీయ వర్క్ షాప్ పోస్టర్ ఆవిష్కరణ




**ఖమ్మం రూరల్, జూలై 3(మనం న్యూస్) :** ఈ నెల 8 ,9, 10 హైదరాబాదులో జరగనున్న (ఏఐవైఎఫ్) అఖిల భారత యువజన సమైక్య జాతీయ వర్క్ షాప్ పోస్టర్ ను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఏదులాపురం గ్రామంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు మామిళ్ళ శ్రీనాథ్ రెడ్డి, గణపారపు ఉపేందర్ ,తేలూరి రవీంద్రబాబు, మామిడాల కిరణ్ దొంతగాని ఉపేందర్ ,కుంచపు మధు బొడ్డు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత..



**ఖమ్మం రూరల్, జూలై 3(మనం న్యూస్) :** మండలంలోని పెద్దతండా పంచాయతీ పరిధిలో గల ఇందిరమ్మ కాలనీలో సోమవారం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులను సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు నందిగామ కృష్ణ లబ్ధిదారులకు అందజేశారు.ఇందిరమ్మ కాలనీకి చెందిన భీమపోగు సారయ్యకు మంజూరైన 17,600,కే.సరితకు మంజూరైన 6000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఏటుకూరి ప్రసాదరావు,ఐద్వా మండల అధ్యక్షురాలు ఏటుకూరి పద్మ,గ్రామ శాఖ సభ్యులు నందిపాటి లక్ష్మయ్య,నాగాటి బాబు,యడవల్లి హనుమంతరావు,ఏనుగు గోవిందరావు,క్రాంతి కుమార్,వీరబాబు,పిల్లి శ్రీను,రామచంద్రు,జోగి సుధాకర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని,విద్యార్థులకు ప్లేట్-గ్లాస్ పంపిణీ



**ఖమ్మం రూరల్, జూలై 3(మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలం యం. వి పాలేం గూడూరుపాడు తనగంపాడు కామంచికల్ గ్రామాల ప్రభుత్వ పాఠశాలను,అంగన్వాడీ కేంద్రలను సందర్శించి విద్యార్థిని,విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కొరకు కందాళ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ప్లేట్-గ్లాస్ స్వయంగా ప్రతి ఒక్క విద్యార్థికి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమా జెడ్పిటిసి వరప్రసాద్ సోడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి వెంకటయపాలెం సర్పంచ్ సంధ్య బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు ఆర్ఎస్ఎస్ కన్వీనర్ వెంకన్న పిఎసిఎస్ చైర్మన్ జరుపుల లక్ష్మణ్ మారమ్మ గుడి చైర్మన్ మట్ట వెంకటేశ్వరరావు సోషల్ మీడియా సతీష్ ముత్యం కృష్ణారావు మురళి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు..

# గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నోటీసులు



**ఖమ్మం రూరల్, జూలై 3(మనం న్యూస్) :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జూలై 6 తారీకు నిరవధికంగా చేస్తున్న సమ్మె నోటీసులు ఖమ్మం రూరల్ ఎంపీడీవో అశోక్ కుమార్ కు జెఎసి ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి రమ్య సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు మాట్లాడుతూ జేఏసీ ఆధ్వర్యంలో గత తొమ్మిది సంవత్సరాల కాలం నుండి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని అనేక దఫాలుగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అందుకే తప్పనిసరి పరిస్థితులలో జులై 6 నుండి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు సమ్మె చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల జేఏసీ నాయకులు కొర్ని నాగరాజు జిల్లేపల్లి రాములు లక్ష్మి నారాయణ వగంర ధర్మేందర్ గంజి రామయ్య రమేష్ పంగ లాలయ్య లచ్చయ్య యేసు ముదిగొండ క్రాంతి విజయ్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లూరి వెంకయ్య కు నివాళులర్పించిన ఆర్మీ రవి



**తిరుమలాయపాలెం, జూలై 3 (మనం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం సుద్ధ వాగు తండా గ్రామ పంచాయతీ ముజాహితిపురం సోమవారం మృతి చెందిన పుల్లూరి వెంకయ్య కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు ఆర్మీ రవి పరామర్శించి మృత దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దహన సంస్కరణల కోసం ఎంఎల్ఏ ఇచ్చిన 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం టిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు బానోత్ మోహన్ సుద్ధ వాగు తండా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ పాచ్చనాయక్ గ్రామ ప్రజలు పుల్లూరి లింగయ్య పుల్లూరి మహేష్ పుల్లూరి వీరయ్య కుటుంబ సభ్యులను పలకరించారు

## స్పోర్ట్స్ పాఠశాలలకు ఎంపికలు



**ఆళ్లపల్లి జులై 3 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని అనంతగు ఆశ్రమ పాఠశాలలో అకింపేట , కరీంనగర్ ,అదిలాబాద్ స్పోర్టట్స్ స్కూల్ లో 4వ 5వ తరగతిలో ప్రవేశాల కొరకు మండల స్థాయి ఎంపికలు సోమవారం నిర్వహించారు, మొత్తం తొమ్మిది ఆటోలలో పోటీలు నిర్వహించారు మండలం నుండి విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేశారని అనంతోగు పీడీ కే కృష్ణ మర్కోడు ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బావు సింగ్, వీరన్న, మోహన్ బాబు, హీరలాలు, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు, ఇస్లావత్ నరేష్, సిఆర్పి రామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జనగర్జన సభ విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు




**బూర్గంపహాడ్, జూలై 3 (మనంన్యూస్) :** జులై 2 న ఖమ్మం లో జరిగిన మహా గర్జన సభ విజయవంతం కావడం తో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యంగ్ డైనమిక్ లీడర్ బట్టా విజయ్ గాంధీ దీమ వ్యక్తం చేస్తున్న ాజకీయ చరిత్రలోనే గుర్తుండి పోయేలా జన గర్జన సభ విజయవంతం అయినది రాష్ట్రంలో ఊహించని విధంగా 100 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగిస్తుందన్నారు ఆదివారం ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ జన గర్జన సభకు పినపాక నియోజకవర్గం మరియు బూర్గంపహాడ్ మండలం నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, సభ విజయవంతం చేయటానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రతి ఒక్కరూ ఖమ్మం చరిత్రలో వందేళ్లు గుర్తుండి పోయేలా సభను విజయవంతము చేయడానికి అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టినా అదరకుండా బెదరక సభకు లక్షలాదిమంది తరలి వచ్చారని సంతోషం వ్యక్తం చేసినారు.తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బిఎస్ఆర్ పార్టీ ఊహించని విధంగా ఎన్నో స్థానాల్లో డిపాజిట్లు గల్లంతు అయ్యే అవకాశం 100% ఉంది అని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి కచ్చితంగ వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**పినపాక, జులై 03(మనం న్యూస్ ) :** గురు పూర్ణిమ వేడుకలు పినపాక మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించు కుని సోమవారం వేకువ జామునుంచే ఈ. బయ్యారం , జానంపేట గ్రామాల్లో గల సాయిబాబా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఈ. బయ్యారం లో గల బాబా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అంబడిపూడి ప్రసాద్ శర్మ మాట్లాడుతూగురువు అంటే అజ్ఞానాన్ని పోగొట్టి జ్ఞానమిచ్చేవారన్నారు. తల్లిదండ్రులు జన్మను మాత్రమే ఇస్తారు. కానీ, మనిషిలోని మూఢత్వాన్ని తొలగించి, మానవ జన్మను సార్థకం చేసుకునే జ్ఞానాన్ని ఇచ్చేది గురువు మాత్రమే అన్నారు. ప్రతిఫలాపేక్ష లేని ప్రేమతో శిష్యుడికి గురువు విద్యను బోధిస్తాడని తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తానంటాడు శిష్యుడని. ఇదీ గురుశిష్యుల సంబంధం అన్నారు. ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధం గురు శిష్య సంబంధం అన్నారు. సాయిబాబా దర్శనానికి తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి భక్తులు బారులు తీరి స్వామివారి దర్శనం చేసుకున్నారు. బాబాకు అభిషేకాలు, అర్చనలతో పాటు భజనలతో ఆలయం సందడిగా మారింది. భక్తులు హారతి కార్యక్రమంలో పాల్గొని పల్లకి సేవ నిర్వహించారు. అభిషేకం, అలంకరణ, ధూపం, పూజలతో బాబాను స్మరించుకున్నారు.బాబాకు ప్రీతికరమైన రొట్టెలను సమర్పించారు. ధుని పూజ ప్రత్యేకంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 2000 మంది భక్తులు అన్నదాన ప్రసాదాల స్వీకరించారు.

## పథకాల అమలుపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 4 (మనంప్రతినిధి) :** పోడు భూముల పట్టాలు పంపిణీ ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో పోడు పట్టాలు పంపిణీ, కుల వృత్తుల వారికి ఆర్థిక సహాయం దరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి చేయుట, రెండవ విడత దళిత బంధు, ఎన్నికల అంశంపై జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 50,595 మందికి పోడు పట్టాలు పంపిణీ చేపట్టినట్లు చెప్పారు. నియోజకవర్గాల వారిగా ఎంపిక చేసిన లబ్ధిదారులకు రానున్న రెండు రోజుల్లో పట్టాలు పంపిణీ పూర్తి చేసి నివేదికలు అందచేయాలని ఎంపీడీఓ లను ఆదేశించారు. లబ్దిదారుల నుండి అక్విడెన్సీ తప్పక తీసుకోవాలని చెప్పారు. కుల వృత్తుల వారికి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆర్థిక సాయం అందచేయుటకు 13,657 మంది ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసియున్నారని విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని ఎంపిడీవోలను ఆదేశించారు. రెండవ విడత దళిత బందుకు నియోజకవర్గానికి 1,100 రాబోతున్నాయని మండల ప్రత్యేక అధికారులు, సెక్టార్ అధికారులు, ఎంపిడిఓలు యూనిట్లు ఏర్పాటు పై కసరత్తు ప్రారంభించాలని చెప్పారు. రెండవ విడత గొర్రెల పంపిణీలో ఎంపిక చేసిన లబ్దిదారులకు యూనిట్లు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ధరణిలో నూతనంగా చేర్చిన అంశాలపై అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. గ్రామాల వారిగా జాబితా సిద్ధం చేయాలని తహసీల్దార్ లను ఆదేశించారు. పునర్విచారణ చేసి నివేదికలు అందచేయాలని చెప్పారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఇంటింటి సర్వే ప్రక్రియ పకడ్బందీగా జరగాలని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని చెప్పారు. సర్వీస్ ఓటర్ల వివరాలు అప్ డేట్ చేయాలని చెప్పారు. మున్సిపాలిటీలలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన పనులు చేపట్టు ప్రక్రియను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్సు ద్వారా తహసీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే..

### జన గర్జన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదములు..
### మండల కాంగ్రెస్ నాయకులు



**కరకగూడెం జులై 3 (మనం న్యూస్):** కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.ఈ సందర్భంగా మాట్లాడుతూ, జులై 2 న జరిగినటువంటి తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేసిన మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు,అభిమానులకు,కార్యకర్తలకు,యూత్ కాంగ్రెస్ నాయకులకు, మహిళలకు, ఐ ఎన్ టి యు సి నాయకులకు, అనుబంధ సంఘాలకు, సభకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నిన్న జన గర్జన సభకు దేశ చరిత్రలో కని విని ఎరుగని విధంగా ప్రజలు అభిమానంతో వెళుతుండగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అధికార మదంతో పోలీసులను అడుగు అడుగున పెట్టీ వాహనాలను అపి సభకు వెళ్లకుండా అపి ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నాలు చేసిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న అభిమానంతో,ఆప్యాయతతో కేసీఆర్ ఎత్తు గడలను తిప్పి కొట్టారు,అఖండ జన సందోహంతో జన గర్జన సభ ను విజయవంతం చేశారన్నారు.కర్ణాటకలో జరిగిన విధంగా రేపు తెలంగాణలో కూడా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.వచ్చే ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, వారి సైన్యం కాంగ్రెస్ పార్టీలో చేరినందున పార్టీకి ఎంతో బలం చేకూరుతుందని, ఐక్యమత్యంతో కలిసి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మహిళా అధ్యక్షురాలు చందా వెంకట్ రత్నమ్మ, బట్టుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, కార్యదర్శి షేక్ రఫీ , మండల నాయకులు కోరగట్ల విశ్వనాథం, పోలేబోయిన సీతారాం బాబు, ఎర్ర సురేష్, జలగం కృష్ణ, గొగ్గలి రవి, తోలం అప్పారావు, చెన్నూరి రవీందర్, గాంధర్ల నరసింహారావు , పడిగా అశోక్, బరపాటి వెంకన్న , మోడెపు సాంబయ్య, దెంచనాల రాజేంద్రప్రసాద్, బిజ్జా రామనాథం, దడిగాల నవీన్, కొరగట్ల నరేందర్, రామకృష్ణ, రాజ మల్ల నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జనగర్జన సభను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

### టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 4 (మనంప్రతినిధి):** బిఆర్ఎస్ ప్రభుత్వం జనగర్జన సభను అడ్డుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి సర్వశక్తులు ఒడినప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా రాహుల్ గాంధీ సభకు విచ్చేసి జనగర్జన సభను విజయవంతం చేసినందుకు అందరికీ కొత్తగూడెం నియోజకవర్గం టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన జన గర్జన సభకు దేశ చరిత్రలో కని విని ఎరుగని రీతిలో జరిగిందన్నారు. కేసీఆర్ అధికార మదంతో పోలీసులను అడుగు అడుగున పెట్టీ వాహనాలను అపి సభకు వెళ్లకుండా అపి ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసినా కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న అభిమానంతో కేసీఆర్ ఎత్తు గడలను తిప్పి కొట్టారని తెలిపారు. అఖండ జన సందోహంతో జన గర్జనసభ ను విజయవంతం చేయడం జరిగిందని, సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే వృద్దులకు, వితంతువులకు, ప్రతి నెల 4వేల రూపాయలు పెన్షన్ పథకం అమలు చేస్తామని చెప్పారన్నారు. మాయ మాటల కేసీఆర్ నీ గద్దె దించాలని, కేసీఆర్ చేసే అరాచకాలను ప్రజలు చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీతో పేదలకు న్యాయ్యం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే వరకు శ్రమిస్తానని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు.

## పోడు హక్కు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే మెచ్చా...



**అన్నపురెడ్డిపల్లి జూలై 03 (మనం న్యూస్):** మండల పరిధిలోని భీముడుగూడెం, ఎర్రగుంట, కోయకట్టు గూడెం, అబ్బుగూడెం, రాజాపురం గ్రామాలలో సోమవారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించి, స్థానిక సమస్యలను తెలుసుకుంటూ పోడు రైతులకు పోడు హక్కుపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు, రైతు బీమా, వర్తింపు పోడు రైతులకు చేశాడని, పోడు రైతుల గుండెల్లో చిరస్మరంగా నిలిచిపోతాడని, గిరిజనుల అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాడని, త్వరలో గిరిజన బంధు పథకం కూడా అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సున్నం లలిత, జెడ్పీటీసీ భారత లావణ్య వైస్ ఎంపీపీ మావిళ్ళపల్లి రామారావు, గుంపిన సొసైటీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు, ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరరావు సెక్రెటరీ గురునాథం కురంప్రమీల ఎంపీటీసీ కురం వెంకటలక్ష్మి. కర్రీ వెంకటేశ్వర్లు తహసిల్దార్ భద్రకాళి, ఎంపీడీవో అన్నపూర్ణ, పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూర్ణిమ పర్వదినం



**భద్రాచలం, జూలై 3( మనం న్యూస్):** జూనియర్ కళాశాల సెంటర్లోని శ్రీ సాయి బాబా వారి మందిరంలో సోమవారం నాడు గురుపూర్ణిమ పర్వదినం అత్యంత ఘనంగా జరిగిందని అని అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు.ఉదయం బాబా వారికి పంచామృత అభిషేకం భక్తులందరి చే పాలతో అభిషేకం జరిపించారు. బాబా వారికి స్వర్ణ ఆభరణాలు ధరింప చేసి నూతన వస్త్రాలు అలంకరించి హారతి పాడారు.శ్రీ సాయిబాబా సేవా సమితి ఆలయ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు మాగంటి సూర్యం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు,పెండెం మురళీమోహన్ కృష్ణ, ఉడుముల వెంకటరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు సాయి శివరామిరెడ్డి, నూకల వెంకట దివాకర్ అనురాధ నలజాల వెంకటేశ్వరరావు శ్రీలత, కొంజేటి శ్రీనివాసరావు సంధ్య,పాలడుగు చైతన్య ప్రసాద్ చంద్రిక,బండారు అశోక్ పల్లవి, రామా మెడికల్ భక్తుల విరాళాలు కలిపి 3,000 మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. భద్రాచలం ఏ ఎస్ పి సాయి మందిరాన్ని సందర్శించారు వారికి గోత్రనామాలతో అర్చన జరిపి అర్చకులు ఆశీర్వచనం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు సాయిబాబా వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, ఉపాధ్యక్షులు టు మాగంటి శ్రీనివాస్ వరప్రసాద్ కోశాధికారి కుంచాలా రమేష్, సభ్యులు చారుగుళ్ల సుబ్రహ్మణ్యం, గొర్ల వెంకటేశ్వరరావు, కొమ్మనపల్లి ఆదినారాయణ,మందరపు నాగరాజు పాల్గొన్నారు.

## దళితబంధు పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలి

### – దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 4 (మనంప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలని, అరకొరగా కొద్ది మంది దళితులకు దళితబందు మంజూరు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని సిపిఐ అనుబంధ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సలిగంటి శ్రీనివాస్ అన్నారు. డిహెచ్ఎస్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మి దేవిపల్లి మండలాల తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు పథకం అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని, పథకం కోసం లక్షలాది నిరుపేద దళిత కుటుంబాలు ఎదురుచూస్తున్నారన్నారు. తొలిదఫా, రెండో దఫా పథకం మంజూరు చేసి చేతులెత్తేసే పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఈ పథకాన్ని రద్దు చేస్తూ దళితులు బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన రీతిలో గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. పథకం మంజూరుకోసం డబ్బులు వసూలు చేసిన వారి వివరాలు సేకరించి వారిని కఠిణంగా శిక్షించాలని, ఈ పథకం అమలలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని కోరారు. జీవో నెం.25ను సవరించి గృహలక్ష్మి పథకంలో ప్రతి దళిత కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయం అందించాలని, ప్రభుత్వ, ప్రైవేటు భూమీ సేకరించి పేదల స్వంతిటి కల నెరవేర్చాలని కోరారు. భూ పంపిణీకి అసైన్డ్ ల్యాండ్ కమిటీని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కె.రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, పోలమూరి శ్రీనివాస్, కొచ్చెర్ల జోసఫ్, పోలమూరి ధనలక్ష్మి, మందా నిర్మల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌డేలో దరఖాస్తులు

### – సత్వర చర్యలకు కలెక్టర్ అనుదీప్ ఆదేశాలు



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 3 ( మనంప్రతినిధి) :** సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ జిల్లా అధికారులను ఆదేశించారు . సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు . ప్రజావాణిలో సమస్య పరిష్కరించాలని వచ్చిన దరఖాస్తులలో ప్రధానంగా, ఇల్లందు మండలానికి చెందిన దైద శాంతకుమారి తాను 10 వ తరగతి వరకు చదువుకున్నానని , భర్త , కుమారుడు చనిపోయారని , వయోవృద్ధులైన తల్లిదండ్రుల పోషణ తనపైనే ఉన్నదని , తనకు ఏదేని శాఖలో ఉద్యోగ అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు కొరకు జిల్లా ఉపాధికల్పన అధికారికి ఎండార్స్ చేశారు.



భద్రాచలం మండలం , మనుబోతుల కాలనీకి చెందిన 14 మంది 35 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్నామని , 2017 సంవత్సరంలో రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేస్తామని మా స్థలాన్ని తీసుకున్నారని , నేటి వరకు రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేయలేదని చేసిన ధరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు కొరకు డిఆర్డెకు ఎండార్స్ చేశారు . పాతకొత్తగూడెం ప్రాంతానికి చెందిన కుంపటి నాగరాజు , నిర్మల దంపతులు దళితబంధు మంజూరు చేయాలని , అట్టి నిధులతో మిని సూపర్ మార్కెట్ ఏర్పాటు చేసుకోగలమని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు కొరకు ఎస్సీ కార్పోరేషన్ ఈడికి ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం , చంద్రాలగూడెం గ్రామానికి చెందిన వజ్జ చుక్కమ్మ సర్వే నెం . 95 / 275 లో ఉన్న 5.2100 కుంటల భూమిని అక్రమంగా ఇతరులు రికార్డుల్లో ఎక్కించుకున్నారని , రైతుబంధు నిధులు కూడా వారి పేరున వేస్తున్నారని విచారణ నిర్వహించి తనకు న్యాయం చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం కలెక్టరేట్ ఈ సెక్షన్ పర్యవేక్షకులకు ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం , 13 వ నెంబర్బస్తీకి చెందిన కుక్క కనకతార తన భర్త వికలాంగుడని , కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని , తనకు సొంతిల్లు లేదని , గృహాలక్ష్మి పథకం క్రింద 3 లక్షల రూపాయలు మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం డిఆర్డెకు ఎండార్స్ చేశారు. అశ్వారావుపేట మండలం , కోయరంగాపురం గ్రామ సర్పంచ్ గోవింద్ కోయరంగాపురం గ్రామపంచాయతి పరిధిలోని గుంటిమడుగు గ్రామానికి మరియు మేకలబండ గ్రామానికి అంగన్వాడీ కేంద్రాలు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారికి ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిఎం షాలంరాజును సన్మానించిన మున్సిపల్ చైర్పర్సన్ దంపతులు

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 03 (మనంప్రతినిధి ):** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గా ఎల్లందు నుండి కొత్తగూడెం ఏరియాకు బదిలీపై వచ్చిన జిఎం షాలంరాజుకి కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి .టిబిజికెఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపుకృష్ణ. జిఎం ఆఫీసులో బొకే అందజేసి మర్యాదపూర్వకంగా శాలువా కప్పి గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ, గతంలో జీకే ఓ సీలో పిఓగా వివిధ హోదాలలో పనిచేసి ప్రమోషన్ పై ఇల్లందు జిఎం గా వెళ్లి తిరిగి కొత్తగూడెం ఏరియా జియంగా రావడం చాలా సంతోష కరమైన విషయమని మునుమందు ఇంకా ఉన్నతమైన హోదాలలో ముందుకు వెళ్లాలని సింగరేణి కార్మికులు అధికారుల మన్ననలు అందుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ జిఎం స్ట్రక్చర్ నెంబర్ లు రాజేశ్వరరావు, జోసఫ్ సెంట్రల్ కమిటీ మెంబర్ మురాద్, బ్రాంచ్ సెక్రటరీ భీముడు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు రవి కుమార్, బూర్గుల రాంసింగ్, మైన్స్ కమిటీ నెంబర్ ప్రకాష్ రావు, బిజికెఎస్ నాయకులు యూనియన్ సభ్యులు గురు స్వామి, అక్బర్ పాషా కెవిరమణ, లక్ష్మణరావు, రాజువీర్, ఈశ్వర్, బిఆర్ఎస్ నాయకులు దొమ్మేటి నాగేశ్వరరావు, సూరిబాబు షరీఫ్, సూరజ్, శేఖర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించి సమ్మెను నివారించాలి

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 4 (మనంప్రతినిధి):** రాష్ట్ర జేఏసీ నిర్ణయం మేరకు ఈనెల 6 నుండి గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టే సమ్మె నోటీసులను సోమవారం పంచాయతీ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు వాసిరెడ్డి మురళి చుంచుపల్లి మండల అధికారులకు అందించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ, గ్రామాల అభివృధికి, పారిశుద్ధ్య నిర్వహణకు అహర్నిశలు శ్రమిస్తున్న పంచాయతి కార్మికుల కనీస వేతన చట్టం ప్రకారం ఇవ్వాల్సిన 26 వేలు ఇవ్వకుండా ఇబ్బందులు పాలు చేయటం దురదృష్ట కరం అని అన్నారు. సమస్యల పరిస్కారం కోసం పలుమార్లు ఆందోళనలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడం వల్లే రాష్ట్ర వ్యాపితంగా నిరవధిక సమ్మెకు పూనుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ దుంపల అమరనాథ్ జిల్లా గౌరవ సలహాదారు రామచంద్రుని కిషోర్, వంశీ, షరీఫ్, శ్రీకాంత్, సంపత్, ప్రవీణ్, దుర్గ, సలీం తదితరులు పాల్గొన్నారు.

# పోడు పట్టాల పంపిణీ, సీజనల్ వ్యాధులు, హరితహారం, బీసీ రుణాల ప్రణాళికలను సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్ జూలై 03(మనం ప్రతినిధి):** సోమవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో ఎంపీడీవోలు,తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యాధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జూన్ 30న పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టామని మిగిలిన పట్టాలను లబ్ధిదారులకు మండలాల వారిగా గ్రామాల వారిగా పంపిణీ చేసేందుకు కార్యాచరణను ఈ మూడు నాలుగు రోజులలో పూర్తి చేయాలని ఆలస్యానికి తావు లేకుండా కంపెనీ కార్యక్రమం చేపట్టాలని పట్టాలను ఇచ్చే సమయంలో అక్విటెన్స్ తీసుకోవాలని అది సెక్షన్ నుండి అధికారులు పొందుపరిచేలా పంపించేందుకు రెడీ చేశామని అదేవిధంగా పట్టాల పంపిణీ చేయు కార్యక్రమంలో మండలాల వారీగా పంచాయతీ కార్యదర్శులు వారి యొక్క ఫోటోలను సేకరించాలని, నాలుగు రోజులలోపు ఇచ్చిన ఇన్స్ట్రక్షన్స్ పాటిస్తూ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, కోడి పట్టాల పంపిణీ లబ్ధిదారులకు రైతుబంధు విషయంలో బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్ త్వరగా అప్లోడ్ చేయాలని మండల అగ్రికల్చర్ అధికారులు చూసుకోవాలని అన్నారు. అదేవిధంగా వానాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. మండల స్థాయిలో పిహెచ్సి ల వారీగా సమీక్ష నిర్వహించి పరిశుభ్రత, ఓపెన్ నాళాలు ఎక్కడెక్కడ ఉన్నాయి, గ్రామాలలో పట్టణాలలో చెత్తాచెదారంతో ఆ స్థలాలను గుర్తించి పరిశుభ్రపరిచే విధంగా అధికారులు గ్రామస్థాయి పట్టణస్థాయి సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేయాలని అన్నారు.బీసీ కులాల లక్ష రూపాయల రుణాల దరఖాస్తులను ఎంపీడీవోలు ఈ మూడు నాలుగు రోజులలో వెరిఫికేషన్ చేసి లబ్ధిదారులను గుర్తించి నివేదికలను అందజేయాలని అన్నారు.జిల్లాలోని మండలాలలో హరితహారం కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటేందుకు స్థలాలను ఎంపిక చేయాలని ఎంపిక చేసిన స్థలాలలో మొక్కలు నాటేందుకు ముందస్తు పనులను పూర్తి చేయాలని తెలిపారు. రోడ్డుకిరువైపులా మొక్కలు నాటేందుకు మండల రహదారులలోని స్థలాలను ఎంపిక చేసి పనులను వేగవంతం చేయాలనిఅన్నారు. ఎంపీడీవోలు ఎన్ఆర్ఈజీఎస్ లో ఈ పనులను చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల తాసిల్దార్లు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కులాన్ని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలి....

## -జిల్లా అధ్యక్షులు రూపన్ శంకర్



**మహబూబాబాద్ జులై 03(మనం ప్రతినిధి):** వడ్డెర కులాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అన్ని విధాల ఆదుకోవాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు రూపన్ శంకర్ అన్నారు. తెలంగాణ వడ్డెర సంఘం, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారంనాడు జిల్లాలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు మహబూబాబాద్ చౌరస్తా నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ ఆఫీస్ ముందు శాంతియుత నిరాహార దీక్ష నిర్వహించి అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం అందజేసినట్టు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రూపన్ శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శంకర్, మహిళా అధ్యక్షురాలు మక్కల్లా నాగలక్ష్మి మాట్లాడుతూస్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా వడ్డెర్ల స్థితిగతులు మారడం లేదుని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డెర కులాన్ని గుర్తించి న్యాయబద్ధంగా రావాల్సిన హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. వడ్డెర్ల స్థితిగతులపై అధ్యయనం చేసి వడ్డెర కులాన్ని బీసీ నుండి తొలగించి ఎస్టిలో చేర్పించేదిశగా ఈ వడ్డెర ఎస్టి డిమాండ్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక అందిచాలని కలెక్టర్ కు వినతి పత్రం అందించడం జరిగింది అని వారు అన్నారు. వడ్డెర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని కోరారు. వడ్డెర్ల కు ప్రత్యేకమైన రిజర్వేషన్ కల్పించి హాస్టల్ వసతి కల్పించి విద్యను అందించాలని కోరారు. వడ్డెర్ల జీవనం వలసళతోనే సాగుతుందని ఇప్పటికైనా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని వడ్డెర్లను ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా బీసీ కులవృత్తుల లోన్లు అర్హులైన వడ్డెర కుటుంబాల అందరికీ ఇవ్వాలని, ఉప్పల్ బాగాయత్ లో నిర్మించబోతున్న వడ్డెర్ల ఆత్మగౌరవ భవనాన్ని 5కోట్లతో రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించి వడ్డెర జాతికి అంకితం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు, జిల్లా కమిటి సభ్యులు వెంకన్న,సంజీవ్,ఉపేందర్,ఐలయ్య,ఎల్లమ్మ,లక్ష్మి వెంకటపతి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## యువత క్రీడలలో రాణించాలి





**గార్ల జులై 03(మనం న్యూస్):** యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని గార్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ ఎంపిపి మూడు శివాజీ చౌహాన్ లు అన్నారు. సోమవారంనాడు స్థానిక బాస్కెట్ బాల్ గ్రౌండ్ లో సర్పంచ్ బన్సిలాల్ ఎంపిపి శివాజీ చౌహాన్ ఆద్వర్యంలో లైటింగ్ పోల్లను ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం సర్పంచ్ బన్సిలాల్ మాట్లాడుతూ గ్రౌండ్ లో అవసరమయ్యే లైటింగ్ కు గ్రామ పంచాయతీ నుండి 50 వేల రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించడంతో క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. లైటింగ్ పనులను మరసటి రోజు నుండే ప్రారంభించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరరావు,జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, కరెంట్ ఏఈ నాగేంద్రబాబు, వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్, పల్లెపంగు నాగరాజు, విశ్రాంత పిడి రామన్న, గార్ల మండల బాస్కెట్ బాల్ క్లబ్ కార్యదర్శి సూత్రపు జయశంకర్, సీనియర్ క్రీడాకారులు కత్తుల ప్రశాంత్, బూర్ల చందర్ శేఖర్, తోడేటి రాము, రెడ్డిమల్ల ఉమేష్, అలవాల పవన్ కుమార్, వడ్డె మహేష్,ఏసుమల్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరెడ్డికి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ నివాళి




**పెద్దవంగర, జులై 3, (మనం న్యూస్) :** మ ం డ ల ం లో ని చిన్నవంగర గ్రామంలో మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమారెడ్డి సోదరుడు వెంకటరెడ్డి అనారోగ్యం కారణంగా ఆదివారం రాత్రి మరణించగా సోమవారం రోజున ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు, పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, నాయకులు శ్రీరామ్ సుధీర్, బొమ్మరబోయిన రాజు, జలగం శేఖర్ , తదితరులు ఉన్నారు.

# ఖమ్మం సభకు తరలివచ్చిన కాంగ్రెస్ బలగాలకు కృతజ్ఞతలు

## మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్



**మహబూబాబాద్, జూలై 3(మనం న్యూస్) :** ఆదివారం ఖమ్మం లో జరిగిన జన గర్జన సభకు తరలివచ్చిన ప్రజానీకానికి కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను అని మాజీ మంత్రి బలరాం నాయక్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ చెప్పినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే 4000 రూపాయల పెన్షన్ అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విధంగా ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని మాట తప్పిందని అన్నారు. నిన్న సభలో రాహుల్ గాంధీ చెప్పినట్టుగా యువతకు నిరుద్యోగ భృతి 4000 రూపాయలు అందిస్తామని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అందుకు సూచనగా కర్ణాటక ఎన్నికలు తెలంగాణలో జరిగిన సభలు సూచిస్తున్నాయని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులు మాత్రమే పూర్తి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో విభేదాలు లేవని అధిష్టానం ఎవరికి టికెట్ కేటాయించిన గెలిపించి తీరుతామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు సాయ శక్తుల కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నునా వత్ రాధా బాయ్, గణపురం అంజయ్య జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు బానోత్ ప్రసాద్ నాయక్ ఆలేటి లక్ష్మీనారాయణ అరుణ్, మండల పార్టీ అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో ఫుల్ జోష్

(మొదటి పేజీ తరువాయి)

పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లోకి చేరడంతో కొంత నాయకత్వ సమస్య తీరినట్లుగా కార్యకర్తలు భావిస్తున్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ పొంగులేటి వస్తున్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌లోకి చేరిన తర్వాత కూడా ఆయన నిత్యం ప్రజల్లోనే ఉంటారనే భావన ఉంది. ఇది పార్టీ శ్రేణులకు ఉపయోకరమైన అంశం. మరో పక్క సుదీర్ఘ పాదయాత్ర చేసిన మల్లు భట్టి విక్రమార్క జిల్లా రాజకీయాలపై ఫోకస్ పెట్టే అవకాశమున్నట్లు కనిపిస్తోంది.

**గ్రూపుల మధ్య సమన్వయం కుదిరేనా...**

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ రెండు గ్రూపులుగా చీలిపోయి ఉంది. ఇప్పుడు పొంగులేటి చేరడంతో మరో గ్రూపు ఏర్పడే సూచనలు కన్పిస్తున్నాయి. కాంగ్రెస్‌కు ఎన్ని గ్రూపులుంటే అంత బలమని సీనియర్ కాంగ్రెస్ నాయకుడొకరు పేర్కొన్నారు. ఆ గ్రూపుల మధ్య సమన్వయం చేయడం విజయవంతమైతే పార్టీ విజయావకాశాలను ఎవ్వరూ ఆపలేరు. కేసీఆర్‌ను గద్దె దించేందుకు తాను మూడు కాదు నాలుగు అడుగులైనా వెనక్కి తగ్గుతానని పొంగులేటి ప్రకటించారు. అందరూ ఇలా సర్దుకుపోతూ ఇతరులతో సమన్వయం చేసుకుంటే పార్టీ విజయం నల్లేరు నడకేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**సర్వే ఆధారంగానే టికెట్లు**

వచ్చే ఎన్నికల్లో సర్వే ఆధారంగానే టికెట్లు కేటాయిస్తామని రాహుల్‌గాంధీ తనతో చెప్పినట్లు పొంగులేటి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో గ్రూపుల గోల ఉంది. భద్రాచలం, మధిరలో సిట్టింగ్ ఎంఎల్‌ఏలు ఉన్నారు. మిగతా చోట్ల ముగ్గురు పైనే టికెట్ ఆశిస్తున్నారు. పొంగులేటి చేరికతో తమ ఆశలు అడియాసలైనట్టేనని కొంతమంది భావిస్తున్నారు. అయితే సర్వే ఆధారంగానే టికెట్ కేటాయింపు ఉంటుందని పలువురు సీనియర్ నేతలు పేర్కొంటున్నారు. నిత్యం నియోకవర్గంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతూ కార్యకర్తల్లో జోష్ నింపుతూ ఉంటే సర్వేలో వారి పేర్లు వచ్చే అవకాశాలు ఉంటాయి. మరి 8 నియోజకవర్గాల్లో చివరకు ఎవరి పేరు ఖరారు అవుతుందనేది దానికి ఇంకా సమయం ఉంది. అప్పటిదాకా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని ఉండే వారికే టికెట్లు వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# పాదయాత్ర 'బంధం'

(మొదటి పేజీ తరువాయి)

ఇలా అనేక కీలక బాధ్యతలు నిర్వహించిన ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరించి వారికి భట్టి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను అడిగి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు 109 రోజుల పాటు జరిగిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలు వారు పొందిన స్ఫూర్తి, జ్ఞాపకాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఆరోగ్యం క్షీణించినా లెక్కచేయకుండా చేసిన పాదయాత్రలో ఆయా గ్రామాల్లో ప్రజలను కదిలించిన సన్నివేశాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి సిబ్బందిని భట్టి విక్రమార్క దుశ్శాలువా కప్పి సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి బాలాజీ ఆత్మీయ సమావేశంలో భట్టి దంపతులను పోచంపల్లి పట్టు శాలువాను కప్పి సత్కారం చేసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు, ఖమ్మం డిసిసి అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాదయాత్ర కన్వీనర్ బుల్లెట్ బాబు, ఓయూ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు లోకేష్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ రవిబాబు, ఖమ్మం ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, పాదయాత్రికులు కల్తీ వెంకట్, డి రాజీవ్ గాంధీ, వేణు, అంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం క్యాంపు కార్యాలయానికి చేరుకున్న భట్టి విక్రమార్క

## క్యాంప్ ఆఫీస్ వద్ద కార్యకర్తల సంబరాలు



**ఖమ్మం, జూలై 3(మనం బ్యూరో) :** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టి విజయవంతంగా పూర్తి చేసుకుని సోమవారం సాయంత్రం ఖమ్మం ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న సందర్భంగా కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు. 109 రోజులపాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాదయాత్ర ద్వారా భట్టి చుట్టు ముట్టేశారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా ఆదివారం ఖమ్మం శివారులో నిర్వహించిన తెలంగాణ గర్జన సభకు ముఖ్యఅతిథి హాజరైన రాహుల్ గాంధీ తిరుగు ప్రయాణంలో ఢిల్లీకి వెళ్తున్న క్రమంలో ఆయనతో పాటు విజయవాడ గన్నవరం ఎయిర్పోర్ట్ కు భట్టి వెళ్లారు. రాహుల్ గాంధీకి వీడుకోలు పలికిన అనంతరం విజయవాడలోనే బస చేసి సోమవారం ఉదయం విజయవాడ కనకదుర్గ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని సాయంత్రం ఖమ్మం కు చేరుకున్నారు. క్యాంపు కార్యాలయానికి చేరుకున్న భట్టి విక్రమార్కకు ఆయన సతీమణి మల్లు నందిని విక్రమార్క హిందూ సాంప్రదాయ పద్ధతిలో హారతులు పట్టి ఇంట్లోకి స్వాగతించారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు.

# పోడు భూములకు పట్టాలు పూర్తి చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

## తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి, బిసి కుల వృత్తుల ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీపై సమీక్ష



**ఖమ్మం జులై 03(మనం బ్యూరో) :** పోడు భూముల పట్టా పంపిణి కార్యక్రమాన్ని మరో 4 రోజుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి, బిసి కుల వృత్తుల ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ, తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్. మాట్లాడుతూ, పోడు భూముల పట్టా పంపిణి కార్యక్రమాన్ని మరో 4 రోజుల్లో పూర్తి చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3 వేల ఇండ్ల చొప్పున గృహలక్ష్మి పథకం క్రింద లబ్దిదారులను ఎంపిక చేయాలని, గృహలక్ష్మి పథకం కింద 3 విడతల్లో లక్ష రూపాయల చొప్పున మొత్తం 3 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. జిల్లాలో ఎరువులు, విత్తనాల కొరత రాకుండా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని, ధరణి లో నూతన పట్టాదారుల బ్యాంకు వివరాలు సేకరించి అప్ డేట్ చేయాలని సూచించారు. తెలంగాణకు హరితహారం క్రింద, గ్రామాల వారిగా మొక్కలు నాటేందుకు అవసరమైన మేర ఉపాధి హామీ పథకం క్రింద పిట్టింగ్ పూర్తి చేయించాలని అన్నారు. బీసి కులవృత్తుల లక్ష ఆర్థిక సహాయం క్రింద వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని అన్నారు. రెండవ దశ గొర్రెల పంపిణీ యూనిట్లపై లక్ష్యాలు నిర్దేశించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన బృందం ఆధ్వర్యంలో గొర్రెల కొనుగోలు చేయాలని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన గ్రామ పంచాయతీ భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో హైద్రాబాద్ సెక్రటేరియట్ నుండి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ పాల్గొన్నారు ఖమ్మం ఐడిఓసి నుండి అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.మధుసూదన్, జిల్లా ఫారెస్ట్ అధికారి సిధార్థ విక్రమ్ సింగ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## చర్చి, మసీదు, కుల ఆరాధ్య దేవాలయాల నిర్మాణానికి రూ. 14,50,000 విరాళం



**నేలకొండపల్లి, జూలై 3(మనం న్యూస్) :** కుల, మత, రాజకీయాలకతీతంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల కోసం చేపట్టిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నేలకొండపల్లిలోని స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో అర్హులైన 30 మంది లబ్ధిదారులకు రూ. 8, 92,500 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో నూతనంగా నిర్మాణం చేస్తున్న చర్చి, మసీదు, ఇతర కుల ఆరాధ్య దేవాలయాల నిర్మాణాలకు గాను 14 లక్షల 50 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. మండలంలోని అనాసాగరం గ్రామంలో టెంట్ హౌస్ నిర్మాణానికి గాను రూ.1,50,000, మంగాపురం తండాలో చర్చి నిర్మాణానికి 2 లక్షల రూపాయలు, భైరవునిపల్లిలో చర్చి నిర్మాణానికి 3 లక్షలు కోరట్లగూడెం గ్రామంలో పీర్ల చావడి నిర్మాణానికి రెండు లక్షల 50 వేల రూపాయలు, నేలకొండపల్లిలో గౌడ సంఘం వారికి కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి రెండు లక్షల 50 వేలు, రజక సంఘం వారికి మడేలయ స్వామి దేవాలయ నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు, ఎస్సీ బీసీ కాలనీలో చర్చి నిర్మాణానికి లక్ష రూపాయలు చొప్పున విరాళాలు అందజేశారు. అనంతరం మండలంలోని భైరవునిపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గుండపునేని పరంకుశరావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గంట సతీష్, నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, నంబూరి సత్యనారాయణ, వజ్జ శ్రీనివాసరావు, సర్పంచులు భూక్య సుధాకర్, మందడి రాజేష్, ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి, వంగవీటి నాగేశ్వరరావు, పేరాల గాంధీ, గొలుసు రవి, మాదాసి ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు: భట్టి

**ఖమ్మం, జూలై 3(మనం న్యూస్)** పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తో పాటు ఖమ్మంలో నిర్వహించిన జనగర్జన బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం, పిప్పిరి గ్రామం నుంచి ప్రారంభమై జులై 02న ఖమ్మం వరకు సాగిన 109 రోజుల పాదయాత్రలో పాల్గొన్న ప్రజలకు సహకరించిన ఏఐసీసీ, పీసీసీ, డిసిసి, బ్లాక్, మండల, గ్రామ శాఖ నాయకులకు, పార్టీ అనుబంధ సంఘాల శ్రేణులకు, సంఘీభావం తెలిపిన సామాజికవేత్తలు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు చెప్పారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన వాటన్నిటిని అధిగమించి ఎదురోడ్డి పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ జన గర్జన సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# కనకదుర్గ ఆలయంలో భట్టి దంపతుల పూజలు



**ఖమ్మం, జూలై 3(మనం న్యూస్) :** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చి పేరిట 109 రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావడంతో సోమవారం ఉదయం భట్టి దంపతులు విజయవాడ కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కను సమర్పించుకున్నారు. వారి వెంట ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తదితర కాంగ్రెస్ నేతలు ఉన్నారు